పేదరిక నిర్మూలనలో తెలంగాణ ముందంజ

- రాష్ట్ర ఏర్పాటు సమయంలో 13.18 శాతం పేదరికం
- నీతి ఆయోగ్ సర్వేలో 3.76 శాతానికి తగ్గుదల
- మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్‌కుమార్

కరీంనగర్ కార్పొరేషన్/ గంగాధర జనవరి 18 : నీతి ఆయోగ్ ఏటా ప్రకటించే పేద నిర్మూలన సర్వేలో తెలంగాణ రాష్ట్రం ముందు వరుసలో ఉందని మాజీ ఎంపీ వినోద్‌కుమార్ అన్నారు. దేశంలోని వివిధ రాష్ట్రాల్లో పేదరిక నిర్మూలనకు చేపట్టిన కార్యక్రమాలపై నీతి ఆయోగ్ సంస్థ ఏటా పరిశీలన చేసి ఏ మేరకు పేదరికం ఉందన్న విషయంలో ఫలితాలను ప్రకటిస్తుందన్నారు. ఇందులో భాగంగా తెలంగాణ రాష్ట్రంలో పేదరికం 3.76 శాతానికి తగ్గినట్లు ప్రకటించిందని పేర్కొన్నారు. ఈ మేరకు కరీంనగర్‌లోని తన క్యాంపు కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రం పేదరిక నిర్మూలనలో ముందు వరుసలో నిలవడం గర్వంగా ఉందన్నారు. 2014లో రాష్ట్రం ఏర్పాటైనప్పుడు 13.18 శాతం మంది ప్రజలు కటిక దరిద్రంలో ఉండేవారని గుర్తు చేశారు. ఇటీవల నీతి ఆయోగ్ సంస్థ దేశవ్యాప్తంగా 10 అంశాలపై సర్వే నిర్వహించిందని, తెలంగాణలో 12 అంశాలపై సర్వే నిర్వహిస్తే 13.18 శాతం నుంచి 3.76 శాతానికి పేదరికం తగ్గిందని ప్రకటించిందన్నారు. రాష్ట్రంలో ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో పేదరికం తగ్గిందని, దీనికి ప్రధానంగా తెలంగాణలో కేసీఆర్ సీఎం అయ్యాక గోదావరి, కృష్ణా నదులపై ప్రాజెక్టుల, తెలంగాణలో ఉన్న 44 వేల చెరువులను పునరుద్ధరించడం ద్వారా రెండు పంటలకు సాగునీళ్లు ఇవ్వడంతోపాటు వ్యవసాయ విస్తీర్ణం పెరగిందన్నారు. దీంతో ధాన్యం ఉత్పత్తిలో తెలంగాణ దేశంలోనే మొదటి స్థానంలో నిలిచిందన్నారు. గ్రామాల్లో సర్పంచ్‌లు పరిశుభ్రత వంటి అంశాలపై శ్రద్ధ పెంచడంతో అనారోగ్య సమస్యల నుంచి ప్రజలకు ఇబ్బందులు లేకుండా పోయాయన్నారు. అటవీ ప్రాంతాల్లోని గిరిజన బిడ్డలకు అనారోగ్య సమస్యలు రాకుండా అడ్డుకట్ట వేయగలిగారన్నారు. పట్టణ ప్రాంతాల్లో పేదరికం పోయిందని, పారిశ్రామిక రంగాలకు 24 గంటల విద్యుత్ ఇవ్వడంతో కర్మాగారాలు మూడు షిఫ్టుల్లో పని చేయడం ద్వారా నిరుద్యోగం వంటి సమస్య తగ్గిందనార్నరు. పదేళ్ల కాలంలో రాష్ట్రాన్ని తెలంగాణ ఉద్యమ నేత, తొలి సీఎం కేసీఆర్ అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడంతోనే తెలంగాణ పేదరిక నిర్మూలన రాష్ట్రంగా దేశంలో మొదటి స్థానంలో నిలిచిందని పేర్కొన్నారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో వ్యసాయం పెరిగిందని, ధాన్యం ఉత్పత్తిలో తెలంగాణ ముందు వరుసలో నిలిచిందన్నారు.

వారసత్వ సంపదను కాపాడుకోవాలి

దేశ సంస్కృతీ, సంప్రదాయాలకు ప్రతీక అయిన పర్యాటక సంపదను కాపాడుకోవల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్‌కుమార్ పేర్కొన్నారు. ప్రముఖ పర్యాటక కేంద్రం కొట్లనర్సింహుపల్లిలోని వీరభద్రస్వామి వార్షికోత్సవాల్లో మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్‌తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు, బీఆర్ఎస్ నాయకులు వినోద్‌కుమార్‌కు ఘన స్వాగతం పలికారు. అనంతరం వారు ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. పురోహితులు వినోద్‌కుమార్, రవిశంకర్‌ను సన్మానించి, ఆశీర్వచనం అందజేశారు. ఇక్కడ గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ ఏనుగు రవీందర్‌రెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ సాగి మహిపాల్‌రావు, పార్టీ మండలాధ్యక్షుడు మేచినేని నవీన్‌రావు, సర్పంచ్ దామోదర్, ఎంపీటీసీలు రాజిరెడ్డి, మధుసూదన్‌రెడ్డి, నాయకులు తిరుపతిగౌడ్, మల్లేశం, భాస్కర్, సంపత్, రవి, శేఖర్, అంజి, రమణారెడ్డి, తోట నాంపెల్లి, హరిబాబు, అఖిల్ తదితరులు పా ల్గొన్నారు. కాగా గంగాధర సర్పంచ్ గంగాధర్‌కు ఇటీవల శస్త్రచికిత్స జరుగగా మాజీ ఎంపీ బోయినిపల్లి వినోద్‌కుమార్, మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ ఆయన నివాసంలో పరామర్శించారు. శస్త్ర చికిత్సకు గల కారణాలను తెలుసుకుని త్వరగా కోలుకోవాలని ఆక్షాంక్షించారు.

గంగాధర : కోట్ల నర్సింహులపల్లిలోని వీరభద్రస్వామి ఆలయంలో మాజీ ఎంపీ వినోద్‌కుమార్‌ను ఆశీర్వదిస్తున్న పురోహితులు

రాములోరి అక్షింతల అందజేత

కార్పొరేషన్, జనవరి 18: మాజీ ఎంపీ వినోద్‌కుమార్, సతీమణి డాక్టర్ మాధవికి కరీంనగర్‌లోని ఆయన నివాసంలో విశ్వహిందూ పరిషత్ సభ్యులు గురువారం అయోధ్య శ్రీరాముడి అక్షింతలతో పాటు ఆహ్వానపత్రికను అందజేశారు. ఈనెల 22న జరిగే రాములవారి విగ్రహ ప్రతిష్టాపనకు రావాలని వీహెచ్‌పీ సభ్యులు కోరారు. కార్యక్రమంలో నగర మేయర్ సునీల్‌రావు, రాజన్న సిరిసిల్ల జడ్పీ వైస్ చైర్మన్ సిద్ధం వేణు, బీఆర్ఎస్ నాయకులు జక్కుల నాగరాజు, మధుసూదన్ రెడ్డి, సాయికృష్ణ, విశ్వహిందూ పరిషత్ విభాగ్ ప్రముఖ్ ఉట్కూరి రాధాకృష్ణారెడ్డి, విద్యాసాగర్, ఆంజనేయులు, రమేశ్, మనోజ్ లాహోటి పాల్గొన్నారు.

అధైర్య పడద్దు అండగా ఉంటా

- గులాబీ జెండా వీడను.. కేసీఆర్ వెంటే నడుస్తా
- నా గెలుపులో సర్పంచుల పాత్ర కీలకం
- హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి

హుజూరాబాద్, జనవరి 18: 'బీఆర్ఎస్ అధికారంలోకి రాలేదని అధైర్య పడద్దు. ఎల్లవేళలా అండగా ఉంటా' అని పార్టీ శ్రేణులకు హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి భరోసా ఇచ్చారు. త్వరలోనే గులాబీ పార్టీకి మంచిరోజులు రానున్నాయని చెప్పారు. తాను పార్టీ వీడుతున్నట్లు కొందరు చేస్తున్న దుష్ప్రచారాన్ని కొట్టిపడేశారు. ఎట్టి పరిస్థితుల్లో బీఆర్ఎస్‌ను వీడబోనని, కేసీఆర్ వెంటే నడుస్తానని స్పష్టంచేశారు. సర్పంచుల పదవీకాలం ముగియనున్న నేపథ్యంలో హుజూరాబాద్ సిటీ సెంట్రల్‌లో గురువారం ఏర్పాటు చేసిన సన్మాన కార్యక్రమానికి ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా కౌశిక్ మాట్లాడారు. కేసీఆర్ లేకుంటే తెలంగాణ లేదని, పట్టుబట్టి ఆయన రాష్ట్రాన్ని సాధించారని, ఆపై అధికారం చేపట్టి తెలంగాణను దేశానికే ఆదర్శంగా నిలిపారని కొనియాడారు. కాంగ్రెస్ హనీమూన్‌లో ఉన్నదని, వందరోజులు పూర్తి కాగానే తమ పార్టీ ప్రజల తరుపున కార్యాచరణ ప్రకటిస్తుందని చెప్పారు. తన గెలుపులో సర్పంచులు కీలకపాత్ర పోషించారని ప్రశంసించారు. సర్పంచులెవరూ నిరుత్సాపడవద్దని, వచ్చే పంచాయతీ ఎన్నికల్లో విజయం కోసం పనిచేయాలన్నారు. వారికి తన సహకారం ఉంటుందని పేర్కొన్నారు. అనంతరం 93 మంది సర్పంచులను ఘనంగా సన్మానించారు. ఇక్కడ జడ్పీచైర్‌పర్సన్ కనుమల్ల విజయ, జడ్పీటీసీ పడిదం బక్కారెడ్డి, నాయకులు ఇరుమల్ల సురేందర్‌రెడ్డి, ముసిపట్ల తిరుపతిరెడ్డి, పొల్నేని సత్యనారాయణరావు, మాడ సాదవరెడ్డి, కన్నూరు సత్యనారాయణరావు ఉన్నారు.

హుజూరాబాద్‌లోని సిటీ సెంట్రల్‌లో సర్పంచ్ దంపతులను సన్మానిస్తున్న ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి

బాధిత కుటుంబాలకు పరామర్శ

హుజూరాబాద్‌టౌన్/వీణవంక,జనవరి 18 : హుజూరాబాద్ పట్టణంలో ఇటీవల మృతి చెందిన కాంగ్రెస్ పట్టణాధ్యక్షుడు సొల్లు బాబు తల్లి సొల్లు సంతోషమ్మ, గుండెపోటుతో మృతి చెందిన బీఆర్ఎస్ కార్యకర్త ప్రతాప శివ తండ్రి ప్రతాప మొండయ్య కుటుంబాలను హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి గురువారం సందర్శించి మృతుల చిత్రపటాల వద్ద నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు. వారి వెంట కౌన్సిలర్లు ప్రతాప తిరుమల్ రెడ్డి, అపరాజ ముత్యంరాజు, బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు గందె శ్రీనివాస్ నాయకులు ఉన్నారు. అలాగే వీణవంక మండల కేంద్రానికి చెందిన జర్నలిస్ట్ పత్తి కొండాల్ రెడ్డి అనారోగ్యానికి గురి కాగా ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి పరామర్శించారు. రూ.10వేల ఆర్థిక సహాయం అందజేశారు. ఇక్కడ ఎంపీపీ రేణుకాతిరుపతిరెడ్డి, వైస్ఎంపీపీ లతాశ్రీనివాస్, సర్పంచ్ నీల కుమారస్వామి, నాయకులు మహేశ్ ఉన్నారు.

భూసేకరణకు రైతుల పట్టాల పరిశీలన

కలెక్టరేట్, జనవరి 18: కరీంనగర్ నుంచి జగిత్యాల వరకు చేపడుతున్న ఎన్‌హెచ్ 563 నాలుగు వరుసల రహదారి నిర్మాణానికి అవసరమైన భూసేకరణ కోసం రైతుల పట్టాల పరిశీలన కలెక్టరేట్‌లోని ఆర్డీవో కార్యాలయ ఆవరణలో కొనసాగుతున్నది. కరీంనగర్ రెవెన్యూ డివిజన్ పరిధిలోని కరీంనగర్ రూరల్, కొత్తపల్లి, రామడుగు, గంగాధర మండలాల్లోని వెంకటాయిపల్లి, ఇస్లాంపుర, గంగాధర, కురిక్యాల, వెదిర, దేశరాజ్‌పల్లి, కొక్కెరకుంట, వన్నారం, కొత్తపల్లి హవేలి, నగునూరు, జుబ్లీనగర్, ఎలబోతారం, ఇరుకుల్ల గ్రామాల మీదుగా వెళ్లే ఈ రహదారి 26.3వ కి.మీ నుంచి 59.353వ కి.మీ వరకు ఉన్న భూ యజమానుల నుంచి భూసేకరణ చేస్తున్నారు. ఇందులో భాగంగా 15రోజుల పాటు మండలాల వారీగా సంబంధిత భూ యజమానుల దస్త్రాల పరిశీలన కొనసాగనున్నది. రెవెన్యూ డివిజనల్ అధికారి కె.మహేశ్వర్ ఆధ్వర్యంలో 13 గ్రామాలకు చెందిన రైతుల ఒరిజనల్ భూరికార్డుల ప్రత్యక్ష పరిశీలన నిర్వహిస్తున్నారు. ఇప్పటికే అవార్డైన భూముల్లో ఏవైనా నిర్మాణాలు, ఇతర కట్టడాలు తప్పిపోతే వాటిపై సంబంధిత రైతుల నుంచి దరఖాస్తులు కూడా స్వీకరిస్తున్నారు. గురువారం నిర్వహించిన కార్యక్రమంలో తహసీల్దార్ రమేశ్‌బాబు, భూసేకరణ విభాగం అధికారి రామస్వామి, శివరామకృష్ణ, రాజేశ్, సర్వేయర్లు పాల్గొన్నారు.

రైతుల పట్టా పుస్తకాలు పరిశీలిస్తున్న అధికారులు

సీఈవోలో ప్రవేశాలకు దరఖాస్తు గడువు పెంపు

తిమ్మాపూర్ రూరల్, జనవరి 18: తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో నడుస్తున్న సెంటర్ ఆఫ్ ఎక్స్‌లెన్స్‌లో ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరంలో ప్రవేశాలకు దరఖాస్తు గడువును ఈనెల 20వ తేదీ వరకు పెంచామని సీఈవో ప్రిన్సిపాల్ దేవేందర్ తెలిపారు. ఆసక్తి గల విద్యార్థులు ఈనెల 20వతేదీలోగా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలన్నారు.

మైనార్టీ గురుకులాల్లో దరఖాస్తుల ఆహ్వానం

కరీంనగర్ రూరల్/గంగాధర, జనవరి 18: కరీంనగర్ మండలం ఇరుకుల్లలోని తెలంగాణ మైనారిటీ గురుకుల పాఠశాల, కళాశాల బాలుర -2లో, గంగాధర మండలం మధురానగర్ తెలంగాణ మైనారిటీ బాలికల గురుకుల పాఠశాల, కళాశాలలో ఐదో తరగతి, ఇంటర్మీడియట్‌లో ప్రవేశాలకు విద్యార్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాళ్లు డాక్టర్ నాజీయ ఫాతిమా, వారుణి గురువారం ప్రకటనలో తెలిపారు. జనవరి 18 నుంచి ఫిబ్రవరి6 తేదీ వరకు www.tmreis.gov.in ద్వారా ఆన్‌లైన్‌లో లేదా నేరుగా పాఠశాలలో గానీ దరఖాస్తులు సమర్పించాలన్నారు. అలాగే 6,7,8 తరగతుల్లో ఖాళీగా ఉన్న సీట్ల భర్తీకి దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. వివరాలకు ఇరుకుల్ల దరఖాస్తుల కోసం 799505 7953, 994911 6470, 7893039484, మధురానగర్‌లో 7995057 850, 8008493600 నంబర్లలో సంప్రదించాలని సూచించారు.

ఆదర్శ పాఠశాలలో ..

వీణవంక, జనవరి 18 : తెలంగాణ ఆదర్శ పాఠశాల ఘన్ముక్లలో ఆరో తరగతిలో ప్రవేశాలకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ డా.వేణుగోపాల్‌రెడ్డి తెలిపారు. మండలంలోని ఘన్ముక్ల ఆదర్శ పాఠశాలలో 2024-25 విద్యా సంవత్సరానికి ఆరో తరగతిలో ప్రవేశాల కోసం దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు, ఫిబ్రవరి 22 వరకు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. అలాగే 7 నుంచి 10వ తరగతి వరకు ఖాళీగా ఉన్న సీ ట్లకు దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. వివరాలకు సంబంధిత వెబ్‌సైట్ telangan ams.cgg. gov.inలో సంప్రదించాలని ప్రిన్సిపాల్ డా. వేణుగోపాల్‌రెడ్డి కోరారు.

సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

ఇల్లందకుంట జనవరి 18 : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలుచేస్తున్న పలు సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని బీజేపీ జాతీయ కార్యవర్గ సభ్యుడు ఈటల రాజేందర్ సూచించారు. గురువారం మండలంలోని లక్ష్మాజిపల్లిలో వికసిత భారత్ సంకల్ప యాత్రలో పాల్గొన్నారు. అనంతరం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ, ప్రభుత్వాల నుంచి వచ్చే సంక్షేమ పథకాల్లో రాజకీయం చేయకుండా అర్హులందరికీ అందించాలని కోరారు. పేద రైతులకే రైతు బంధు అందించాలని, పంటలు పండిస్తున్న రైతులకు మద్దతు ధర కల్పించాలని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం పీఎం కిసాన్ కింద మూడు విడుతల్లో రూ.2వేల చొప్పున రైతు ఖాతాల్లో డబ్బులు జమచేస్తుందని వివరించారు. ఇక్కడ సర్పంచ్ ఎల్లారెడ్డి, వైస్ ఎంపీపీ జ్యోత్స్న, బీజేపీ మండలాధ్యక్షుడు తిరుపతిరెడ్డి ఉన్నారు.

శివాలయాన్ని శుభ్రం చేసిన బండి సంజయ్

విద్యానగర్, జనవరి 18: అయోధ్య రామ మందిరం ప్రతిష్ఠ సందర్భంగా ప్రధాని మోదీ పిలుపుమేరకు 'స్వచ్ఛత అభ్యాన్'లో (ఆలయాల స్వచ్ఛత కార్యక్రమం) భాగంగా కరీంనగర్‌లోని పద్మనగర్‌లో గల శివాలయ గర్భగుడిని గురువారం బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్ శుభ్రం చేశారు. అలాగే ఆలయ పరిసరాలను కూడా శుభ్రం చేశారు. ఆలయాలను సంరక్షించుకునే బాధ్యత హిందువులందరిపై ఉందన్నారు. శ్రీరాముడి ప్రాణ ప్రతిష్ఠ కార్యక్రమం కోసం ప్రజలంతా ఆసక్తిగా ఎదురు చూస్తున్నారని పేర్కొన్నారు.


ఆలయాన్ని శుభ్రం చేస్తున్న ఎంపీ

భ్రూణ హత్యలు నేరం

తిమ్మాపూర్, జనవరి 18: భ్రూణ హత్యలు నేరమని ఎంపీపీ కేతిరెడ్డి వనితాదేవేందర్‌రెడ్డి పేర్కొన్నారు. గురువారం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో అధికారులు, గ్రామ కమిటీలతో సమావేశం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ, గర్భస్థ శిశులింగ నిర్ధారణ పరీక్షలు నిర్వహించడం చట్ట వ్యతిరేకమని గ్రామీణ వైద్యులకు అవగాహన కల్పించాలన్నారు. ఈనెలాఖరు వరకు 'ఆపరేషన్ స్మైల్' టీంలు గ్రామాల్లో పర్యటిస్తాయన్నారు. పిల్లలకు ఆపద వస్తే చైల్డ్ హెల్ప్‌లైన్ 1098కు ఫోన్ చేయాలన్నారు. ఇక్కడ సీడీపీవో సబిత, తహసీల్దార్ కనకయ్య, ఎంఈవో శ్రీనివాస్ రెడ్డి, వైద్యాధికారి ప్రణవ్, చైల్డ్ హెల్ప్‌లైన్ కోఆర్డినేటర్ సంపత్ పాల్గొన్నారు.

అద్దంకి దయాకర్‌కు ఎమ్మెల్సీ ఇవ్వలేదని..

- కాంగ్రెస్‌నాయకుల నిరసన

చొప్పదండి,జనవరి18(రామడుగు) : టీపీసీసీ ప్రధాన కార్యదర్శి అద్దంకి దయాకర్‌కు ఎమ్మెల్సీ అభ్యర్థిగా ప్రకటించకపోవడంపై ఆ పార్టీ నాయకులు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ మేరకు కరీంనగర్ జిల్లా రామడుగు మండలకేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద మాలమహానాడు నాయకులు నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా కరీంనగర్ జిల్లా మాలమహానాడు అధ్యక్షుడు, కాంగ్రెస్ జిల్లా అధికార ప్రతినిధి కాడె శంకర్ మాట్లాడుతూ అద్దంకి దయాకర్‌కు అవకాశం ఇచ్చినట్టే ఇచ్చి చివరి క్షణంలో తొలగించడం సరికాదని సూచించారు. వెంటనే ఆయనకు ఎమ్మెల్సీగా అవకాశం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి కరీంనగర్ జిల్లా సోషల్ మీడియా కోఆర్డినేటర్ జవ్వాజి అజయ్, మండల ఎస్సీసెల్ అధ్యక్షుడు జక్కుల బాబు. గునుకొండ అశోక్, క్రిస్టఫర్, హనుమంతు, తిరుపతి, మధుసూదన్, శివ, శ్రావణ్ పాల్గొన్నారు.

నిరసన తెలుపుతున్న నాయకులు

నమస్తే తెలంగాణ CLASSIFIED
WANTED
jobs Apply Now!
★త్రివేణి హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం, జీతం: 18K. Ph: 9160900024/9640400073.
NT-319415-All

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
నమస్తే తెలంగాణ
200
50
3+1
GST 5% వర్తించును
Cell: 91827 77571
91827 77194

వాణీనికేతన్‌లో ప్రారంభమైన స్పోర్ట్స్‌మీట్-2024

ఒలింపిక్ జ్యోతిని వెలిగించి ప్రారంభిస్తున్న డైరెక్టర్ రేణుక

కొత్తపల్లి, జనవరి 18: ముకరంపురలోని వాణీనికేతన్ బాలవిహార్ ఇంగ్లిష్ మీడియం పాఠశాలలో గురువారం వార్షిక స్పోర్ట్స్‌మీట్-2024 ఘనంగా ప్రారంభమైంది. పాఠశాల డైరెక్టర్ పీ రేణుక ఒలింపిక్ జ్యోతిని వెలిగించి ప్రారంభించారు. విద్యార్థులకు కేవలం చదువు మాత్రమే కాకుండా అన్ని రంగాల్లో నైపుణ్యంగా తీర్చిదిద్దేందుకు భాషా, సాంస్కృతిక, క్రీడా పోటీలను ప్రతి సంవత్సరం నిర్వహిస్తున్నామన్నారు. పోటీల్లో భాగంగా విద్యార్థులు వేసిన యోగాసనాలు, డంబుల్స్, కబడ్డీ డ్యాన్స్ ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో రిటైర్డ్ ప్రధానోపాధ్యాయుడు హన్మంతరావు, ప్రిన్సిపాల్ ప్రశాంత్, కిడ్స్‌కేర్ ఇన్‌చార్జి జేసన్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పారమిత విద్యార్థిని ప్రతిభ


తన ప్రాజెక్టు గురించి వివరిస్తున్న శుభశ్రీ సాహు

కమాన్‌చౌరస్తా, జనవరి 18: నేషనల్ కౌన్సిల్ ఆఫ్ ఎడ్యుకేషనల్ రీసెర్చ్ అండ్ ట్రైనింగ్, స్టేట్ కౌన్సిల్ ఆఫ్ ఎడ్యుకేషనల్ రీసెర్చ్ అండ్ ట్రైనింగ్ మహారాష్ట్ర సహకారంతో పూణెలోని బాలేవాడి స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లో జరిగిన ప్రతిష్ఠాత్మక జాతీయస్థాయి వైజ్ఞానిక ప్రదర్శనలో శుభశ్రీసాహు ప్రతిభ కనబరిచింది. జిల్లా కేంద్రంలోని పద్మనగర్ పారమిత హెరిటేజ్ పాఠశాలలో శుభశ్రీ సాహు పదో తరగతి చదువుతున్నది. శుభశ్రీ సాహు రూపొందించిన ప్రాజెక్ట్ 'ఆగ్రో మెషిన్' అందరినీ ఆకట్టుకోగా, మహారాష్ట్ర గవర్నర్ రమేశ్ బైస్, ఉప ముఖ్యమంత్రి అజిత్ పవార్, విద్యా శాఖ మంత్రి దీపక్ కేసర్కర్ విద్యార్థినిని ప్రత్యేకంగా అభినందించారు. కాగా పారమిత విద్యా సంస్థల చైర్మన్ డాక్టర ప్రసాద్ రావు విద్యార్థిని శుభశ్రీని ప్రత్యేకంగా అభినందించారు.

జిల్లాలో బాలికా దినోత్సవం

కలెక్టరేట్, జనవరి 18: జాతీయ బాలికా దినోత్సవాన్ని పురస్కరించుకుని స్త్రీ,శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జిల్లాలో బాలికా దినోత్సవాలు మొదలయ్యాయి. ఈనెల 24 వరకు కొనసాగనుండగా, ఉత్సవాల్లో భాగంగా బాలల రక్షణ, బాలికల్లో నైపుణ్యాభివృద్ధిపై సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో గ్రామస్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నారు. ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో బాలికలకు క్రీడా పోటీలు నిర్వహించనున్నట్లు జిల్లా సంక్షేమాధికారి ఎం.సరస్వతి తెలిపారు. బాల్య వివాహాల నిర్మూలనకు మత పెద్దలతో సమావేశాలు, పరిశుభ్రత కిట్ల పంపిణీపై వర్క్‌షాప్ నిర్వహించనున్నట్లు గురువారం విడుదల చేసిన ప్రకటనలో ఆమె వెల్లడించారు.

రాజకీయ కక్ష సాధింపులు మానుకోవాలి

తెలంగాణ చౌక్, జనవరి18: బీఆర్ఎస్ నాయకుల ప్రోద్బలంతోనే గన్నేరువరం మండలం హనుమాజీపల్లెకి చెందిన కూరపాటి సంపత్ తన మీద అసత్య ఆరోపణలు చేస్తున్నాడని ఎంపీపీ లింగాల మల్లారెడ్డి ఆరోపించారు. ప్రెస్‌భవన్‌లో గురువారం మండలానికి చెందిన పలు కుల సంఘ సంఘాల నాయకులతో కలిసి విలేకరుల సమావేశంలో మాట్లాడారు. హనుమాజిపల్లెలో తన ఇంటి ఎదురుగా ఉండే కూరపాటి సంపత్‌తో ఐదేండ్లుగా మాటలు లేవన్నారు. బెల్ట్ షాపులు మూసివేయాలని ప్రభుత్వం నిర్ణయించడంతో గ్రామాల్లో ఎక్సైజ్ పోలీసులు దాడులు చేసి కేసులు నమోదు చేస్తున్నారన్నారు. కాగా సంపత్ ఇంటి మీద ఎక్సైజ్ పోలీసులు చేసిన దాడిలో తన ప్రమేయం లేదన్నారు.

గండిని తొందరగా పూడ్చాలి

చొప్పదండి, జనవరి 18: రుక్మాపూర్ గ్రామ శివారులో నుంచి వెళ్తున్న డీ-89 కాలువకు పడిన గండిని త్వరగా పూడ్చాలని ఎంపీపీ చిలుక రవీందర్ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. కాలువకు గండిపడిన విషయాన్ని ఎంపీపీ రవీందర్‌కు, ఓ రైతు ఫోన్ ద్వా రా సమాచారాన్ని అందించారు. స్పం దించిన ఎంపీపీ, ఎస్ఆర్ఎస్పీ అధికారులకు సమాచారం అందించి కాలువను పరిశీలించారు. గండి వల్ల రోడ్డు రాకపోకలకు అంతరాయం కలుగడంతో మరమ్మతులు చేపట్టాలని ఆదేశించారు. ఆయన వెంట ఎస్ఆర్ఎస్పీ ఏఈ మౌనిక, ఏఈవో ప్రసన్నకుమార్, లస్కర్ కొమురయ్య, రైతులు పాల్గొన్నారు.

'హిట్ అండ్ రన్' చట్టాన్ని రద్దు చేయాలి

తెలంగాణ చౌక్, జనవరి18: కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన హిట్ అండ్ రన్ చట్టాన్ని రద్దు చేయాలని పబ్లిక్ ప్రైవేట్ రోడ్ ట్రాన్స్‌పోర్ట్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు పున్నం రవి డిమాండ్ చేశారు. చట్టాన్ని రద్దు చేయాలనే డిమాండ్లతో ఈనెల 25న నిర్వహించనున్న ధర్నా పోస్టర్‌ను గురువారం ప్రైవేట్ డ్రైవర్స్ అసోసియేషన్ యూనియన్ కార్యాలయంలో ఆవిష్కరించారు. అనంతరం అయన మాట్లాడారు. కేంద్రప్రభుత్వం రవాణా కార్మికుల హక్కులను కాలరాస్తున్నదని మండిపడ్డారు. ఇక్కడ నాయకులు కరుణాకర్, మహేశ్, తిరుపతి, నరేశ్, శేఖర్,విజయ్ ఉన్నారు.

పెండింగ్ కేసులు త్వరగా పరిష్కరించాలి

రాంనగర్, డిసెంబర్ 18: ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో పెండింగ్‌లో ఉన్న కేసులను త్వరగా పరిష్కరించాలని సీపీ అభిషేక్ మహంతి పోలీస్ అధికారులను ఆదేశించారు. గురువారం రూరల్ ఏసీపీ సబ్ డివిజన్ స్థాయి నేర సమీక్షా సమావేశాన్ని రూరల్ ఏసీపీ కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా కరీంనగర్ పోలీస్ కమిషనర్ అభిషేక్ మహంతి మాట్లాడారు. రూరల్ సబ్ డివిజన్ పరిధిలో పోలీసు స్టేషన్ల వారీగా పెండింగులో ఉన్న కేసుల వివరాలు, వాటి పురోగతిని అడిగి తెలుసుకున్నారు. పెండింగ్‌కు గల కారణాలు తెలుసుకుని త్వరగా, వాటిని దర్యాప్తు జరిపి ముగించాలన్నారు. నిత్యం నమోదయ్యే క్రిమినల్ కేసులతో పాటు, ఆర్థిక నేరాలు, భూతగాదాలు, భూ ఆక్రమణ, రౌడీషీటర్లపై నిఘా, పెండింగ్ వారెంట్ల అమలుకు ప్రాధాన్యమివ్వాలని తెలిపారు. సమావేశంలో ఏసీపీలు కరుణాకర్‌రావు, విజయ్‌కుమార్, ఇన్‌స్పెక్టర్లు రవీందర్, రాజ్‌కుమార్, స్వామి, ఎస్ఐలు పాల్గొన్నారు.

రంగోలి విజేతలకు బహుమతుల ప్రదానం

కొత్తపల్లి, జనవరి 18: సంక్రాంతి పండుగను పురస్కరించుకొని కరీంనగర్‌లోని మానేరు విద్యాసంస్థల విద్యార్థులకు నిర్వహించిన రంగోలి పోటీ విజేతలకు మానేరు విద్యాసంస్థల అధినేత కడారి అనంతరెడ్డి బహుమతులను ప్రదానం చేశారు. పాఠశాలకు చెందిన 160 మంది బాలబాలికలు రంగోలి పోటీల్లో పాల్గొనగా జూనియర్స్, సీనియర్స్ విభాగాల్లో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు డైరీలు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. విద్యార్థులు కేవలం విద్యలోనే కాకుండా అన్ని రంగాల్లో రాణించాలన్నారు. బాలురు, బాలికలతో పోటీ పడి రంగోలి పోటీల్లో పాల్గొనడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో మానేరు విద్యాసంస్థల డైరెక్టర్ కడారి సునీతారెడ్డి, ప్రిన్సిపాల్, వైస్ ప్రిన్సిపాల్ పాల్గొన్నారు.

సదరం క్యాంపునకు 73 మంది హాజరు


సదరం క్యాంపును పరిశీలిస్తున్న సూపరింటెండెంట్ వీరారెడ్డి

విద్యానగర్, జనవరి 18: కరీంనగర్‌లోని జనరల్ హస్పిటల్‌లో మానసిక దివ్యాంగుల కోసం నిర్వహించిన సదరం క్యాంపునకు గురువారం 73 మంది హాజరయ్యారని సూపరింటెండెంట్ డాక్టర్ వీరారెడ్డి తెలిపారు. ఆన్‌లైన్‌లో బుక్ చేసుకున్న వారు నేరుగా క్యాంపునకు హాజరు కావాలన్నారు. ఎవరైనా సర్టిఫికెట్ ఇస్తామని డబ్బులు తీసుకుంటే తన దృష్టికి తీసుకురావాలని సూచించారు. క్యాంపులో సైకియాట్రిస్ట్ అప్సియాకుల్సు, సీనియర్ రెసిడెంట్ దీక్షిత్ రోగులను పరీక్షించారు.

నాటుసారా స్వాధీనం

రాంనగర్/ఇల్లందకుంట, జనవరి 18: జిల్లా ఎక్సైజ్ టాస్క్‌ఫోర్స్ ఆధ్వర్యంలో జమ్మికుంట పరిధిలోని ఇల్లందకుంట మండలం సిరిసేడులో దాడులు నిర్వహించారు. గ్రామానికి చెందిన దుగ్యాల పరమేశ్ నాటుసారా తయారు చేస్తున్నట్లు సమాచారం అందడంతో సీఐ నాగేశ్వర్‌రావు ఆధ్వర్యంలో తనిఖీ చేశారు. 20 లీటర్ల నాటుసారాను స్వాధీనం చేసుకుని, 375 లీటర్ల బెల్లం పానకాన్ని ధ్వంసం చేశారు. కాగా పరమేశ్ పరారీలో ఉన్నాడు. దాడుల్లో సీఐ వెంట ఎస్ఐ శ్రీనివాస్, సిబ్బంది మోసిన్, కుమార్‌యాదవ్, ఖాసింబీ, కమలాకర్ ఉన్నారు.

'డ్రంకెన్ డ్రైవ్'లో ఏడుగురికి జైలు

రాంనగర్, జనవరి 18: నగరంలో మద్యం సేవించి వాహనాలు నడుపుతూ పట్టుబడిన 24మందిని గురువారం కోర్టులో హాజరుపరచగా ఏడుగురికి జైలుశిక్ష విధించినట్లు ట్రాఫిక్ ఏసీపీ ఎండీ సర్వర్ తెలిపారు. 24 మందిని హాజరు పరుచగా ఇద్దరికీ పది రోజులు, మరో ఇద్దరికి 5 రోజులు, ముగ్గురికి మూడురోజుల చొప్పున జైలుశిక్ష, రూ.14 వేల జరిమానా విధించారు. మిగతా 17 మందికి రూ.30వేల జరిమానా విధించారు.

బీఆర్ఎస్ నాయకుల పరామర్శ

చిగురుమామిడి, జనవరి 18: నవాబ్‌పేట్‌కు చెందిన బీఆర్ఎస్ నియోజకవర్గ యూత్ నాయకుడు బోయిని మనోజ్ తండ్రి వెంకటయ్య మృతిచెందగా ఆయన కుటుంబాన్ని బీఆర్ఎస్ మండల శాఖ ఆధ్వర్యంలో గురువారం పరామర్శించారు. మృతదేహం వద్ద నివాళులర్పించారు. పరామర్శించిన వారిలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు అంజయ్య, సర్పంచ్ సుద్దాల ప్రవీణ్, నాయకులు కొత్త శ్రీనివాస్‌రెడ్డి, కొమురయ్య, మంకు శ్రీనివాస్‌రెడ్డి, రాంబాబు, సత్యనారాయణ, వేణు, సదానందం, పోచయ్య ఉన్నారు.

'బండి' క్షమాపణ చెప్పాలి

చిగురుమామిడి, జనవరి 18: ప్రజా తీర్పును అవమానించేలా వ్యాఖ్యలు చేసిన ఎంపీ బండి సంజయ్ క్షమాపణలు చెప్పాలని డీసీసీ అధికారప్రతినిధి ప్రవీణ్‌కుమార్ డిమాండ్ చేశారు. చిగురుమామిడిలో గురువారం ఆయన మాట్లాడుతూ, పార్లమెంట్ ఎన్నికల తర్వాత రాష్ట్ర సర్కారు కూలిపోతుందని ఆరోపణలు చేసిన సంజయ్ ప్రభుత్వాన్ని కూల్చే కుట్ర ఎవరిదో చెప్పాలని పేర్కొన్నారు. ఏ ఉద్దేశంతో ఈ వ్యాఖ్యలు చేశారో, దాని వెనుక దాగి ఉన్న కుట్రను నివృత్తి చేయాలన్నారు. ఆధారాలు చూపకపోవడమూ నేరమేనని పేర్కొన్నారు. సర్కారును కూల్చే విషయం సంజయ్‌కు ఏవిధంగా తెలిసిందో చెప్పాలన్నారు.

సైన్స్ టాలెంట్ టెస్ట్ వాయిదా

కమాన్‌చౌరస్తా/కలెక్టరేట్, జనవరి 18 : జన విజ్ఞాన వేదిక చెకుముకి సైన్స్ సంబురాల్లో భాగంగా రాష్ట్ర స్థాయిలో నిర్వహిస్తున్న పాఠశాల స్థాయి సైన్స్ టాలెంట్ టెస్ట్‌ను ఈనెల 22కు వాయిదా వేసినట్లు అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు వెంకటేశ్వర్‌రావు, శంకర్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. అలాగే మండల, జిల్లా స్థాయి పరీక్షలు జనవరి 27, ఫిబ్రవరి 3న ఉంటాయని వారు వివరించారు. రాష్ట్రస్థాయి పోటీలు ఫిబ్రవరి 9,10,11 తేదీల్లో జరుగనున్నట్లు వెల్లడించారు. వివరాలకు 63047 04413, 97032 95685 నంబర్లలో సంప్రదించాలని సూచించారు. కాగా చెకుముకి పోటీల గోడప్రతులను గురువారం కలెక్టర్ పమేలా సత్పతి కలెక్టరేట్‌లోని తన చాంబర్‌లో ఆవిష్కరించారు.

ఎరువులు అందించడమే లక్ష్యం

జమ్మికుంట/కరీంనగర్ రూరల్, జనవరి 18 : పంటల సీజన్‌లో రైతులకు ఎరువుల కొరత లేకుండా సకాలంలో అందించడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని కరీంనగర్ డీఏవో శ్రీధర్ స్పష్టం చేశారు. గురువారం మండలంలోని ఫర్టిలైజర్ షాపుల్లో ఏవో గోవర్ధన్‌రెడ్డి ఆధ్వర్యంలో ఎరువుల అమ్మకాలపై తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఫెర్టిలైజర్ షాపు యజమానులు ఎరువులను పక్కదారి పట్టించకుండా సబ్సిడీ ఎరువుల ఆన్‌లైన్, స్టాక్ రిజిస్టర్ల క్రయ, విక్రయాలు బోర్డు ఏర్పాటు చేయాలని సూచించారు. అలాగే, కరీంనగర్ రూరల్ మండలం దుర్శేడ్, నగునూర్‌లోని ఫర్టిలైజర్ దుకాణాల్లో వ్యవసాయాధికారి సత్యం తనిఖీలు నిర్వహించారు. ఆయా దుకాణాల్లో యూరియా, డీఏపీ, ఈపీవోఎస్ మెషిన్‌తో పాటు నిల్వ ఉన్న ఎరువుల రికార్డులను పరిశీలించారు.